www.aksharadarbar.com
మంగళవారం 25, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :122 | పేజీలు : 04 | వెల : 05

వంద ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

- రూ. 51 కోట్లతో 124 చెరువులకు మరమ్మతులు
- స్కూళ్లలో మౌలిక వసతుల కోసం రూ.140 కోట్లు
- ఔటర్ రోడ్డు కోసం కేంద్రానికి ప్రతిపాదనలు
- శాయంపేట, మొగుళ్లపల్లికి అంబులెన్స్ లు
- నేను పాలకున్ని కాదు సేవకుడిని
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

05

ఎవరికో ఛాన్స్ !

కేబినెట్ విస్తరణకు లైన్ క్లియర్

- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీ..
- నిన్న ఇద్దరు కేంద్ర మంత్రులతో భేటీ
- నేడు కేంద్రమంత్రి నడ్డాతో సమావేశం
- కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతోనూ వరుస సమావేశాలు
- మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీతోపాటు పీసీసీ చీఫ్ ఎంపికపై చర్చలు
- చేరికల అంశంపైనా సీరియస్ డిస్కషన్
- హైదరాబాద్ రాగానే పెండింగ్ లో ఉన్న కీలక అంశాలపై నిర్ణయాలు
- పదవుల కోసం ఎదురుచూస్తున్న ఆశావహుల్లో ఉత్కంఠ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ లో బిజీగా ఉన్నారు. సోమవారం కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, ఖట్టర్ తో భేటీ అయ్యారు. మంగళవారం మరో కేంద్రమంత్రి జేపీ నడ్డాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక సమస్యలపై వారితో చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి మాట్లాడారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ హైకమాండ్ తోనూ రేవంత్ సమావేశమవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని తీసుకెళ్లి పార్టీ పెద్దలకు పరిచయం చేసిన సంగతి తెలిసిందే. దీంతో పోచారానికి కేబినెట్ లో బెర్త్

02

ఖాయమైందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలోనే తెలంగాణలో కేబినెట్ విస్తరణతోపాటు కొత్త పీసీసీ చీఫ్ ఎంపిక, నామినేటెడ్ పోస్టుల భర్తీ వంటి పలు కీలక అంశాలపై సీఎం హైకమండ్ తో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి తిరిగి రాగానే తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి పెండింగ్ లో ఉన్న కీలకమైన అంశాలపై నిర్ణయాలు వెలువడే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో పార్టీలో పదవుల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

-అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

కేసీఆర్ అలర్ట్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఫాంహౌస్ లో అత్యవసర సమావేశం
- పార్టీ మారొద్దని సూచన.. భవిష్యత్తు మనదేనంటూ భరోసా
- భేటీకి హాజరైన కేటీఆర్, హరీశ్ రావు

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అలర్ట్ అయ్యారు. ఎమ్మెల్యేలు చేజారకుండా జాగ్రత్త చర్యలు ప్రారంభించారు. ఇందుకోసం మంగళవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో తమ పార్టీ ఎమ్మెల్యేలతో అత్యవసరంగా సమావేశమయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీని వీడుతున్న క్రమంలో ఆయన ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తదితరులు హాజరైనట్లు సమాచారం.

- అక్షర దర్బార్ , హైదరాబాద్

02

కలం పట్టిన హస్తాలతో
పొలంలో నాటు..

- రైతులతో కలిసి వరి నాటు వేసిన కలెక్టర్
- సేంద్రీయ ఎరువులను వాడాలని రైతులకు సూచన
- వడ్లకొండలో వచ్చిరొట్ట పంట పరిశీలన

02

గాడితప్పిన పంచాయతీ పాలన!?

- పట్టించుకోని ప్రత్యేకాధికారులు
- కార్యదర్శుల పనితీరుపై పర్యవేక్షణ కరువు
- పారిశుధ్య నిర్వహణపై ఎందుకీ నిర్లక్ష్యం...?

పంచాయతీల్లో పాలన గాడి తప్పుతోంది. అడిగేవారు లేకపోవడంతో అంతా అస్తవ్యస్తంగా మారింది. పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై అజమాయిషి లోపించింది. పారిశుధ్య నిర్వహణ గతి తప్పింది. ప్రత్యేక అధికారులు తమకు అప్పగించిన అదనపు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదు. జిల్లా అధికారులు మాత్రం అంతా బాగానే ఉందని కొసమెరుపు మాటలు చెబుతున్నారు. కేసముద్రం మండలంలో నెలకొన్న పరిస్థితిపై ప్రత్యేక ఫోకస్. ఉమ్మడి కేసముద్రం మండలంలో 40 గ్రామపంచాయతీలుండగా పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ప్రత్యేక అధికారులు, కార్యదర్శుల పనితీరు మెరుగ్గా ఉండడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. – అక్షర దర్బార్/కేసముద్రం

03

ఎవరికో ఛాన్స్ !

- కేబినెట్ విస్తరణకు లైన్ క్లియర్..
- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీ..
- నిన్న ఇద్దరు కేంద్ర మంత్రులతో భేటీ
- నేడు కేంద్రమంత్రి నడ్డాతో సమావేశం
- కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలతోనూ వరుసగా సమావేశాలు
- మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీతోపాటు
- పీసీసీ చీఫ్ ఎంపికపై సుదీర్ఘ చర్చలు
- చేరికల అంశంపైనా సీరియస్ డిస్కషన్
- హైదరాబాదుకు రాగానే పెండింగ్‌లో ఉన్న కీలక అంశాలపై నిర్ణయాలు
- పదవుల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహుల్లో కొత్త ఆశలు

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి :

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్‌లో బిజీగా ఉన్నారు. సోమవారం కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, ఖట్టర్‌తో భేటీ అయ్యారు. మంగళవారం మరో కేంద్రమంత్రి జేపీ నడ్డాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక సమస్యలపై వారితో చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి మాట్లాడారు. ఈక్రమంలోనే కాంగ్రెస్ హైకమాండ్‌తోనూ రేవంత్ సమావేశమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని తీసుకెళ్లి పార్టీ పెద్దలకు పరిచయంచేసిన సంగతి తెలిసిందే. దీంతో పోచారానికి కేబినెట్‌లో బెర్త్ ఖాయమైందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలోనే తెలంగాణలో కేబినెట్ విస్తరణతోపాటు కొత్త పీసీసీ చీఫ్ ఎంపిక, నామినేటెడ్ పోస్టుల భర్తీ వంటి పలు కీలక అంశాలపై సీఎం హైకమండ్‌తో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి తిరిగి రాగానే తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కీలకమైన అంశాలపై నిర్ణయాలు వెలువడే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో పార్టీలో పదవుల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

- త్వరలోనే మంత్రివర్గ విస్తరణ !

తెలంగాణ మంత్రివర్గంలో ఇంకా ఆరు ఖాళీలు ఉన్నాయి. కొన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. ఈ క్రమంలో కేబినెట్‌లో ఖాళీగా ఉన్న ఆరు స్థానాల్లో నాలుగైదు స్థానాలను భర్తీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. గతంలోనే హైకమాండ్ నుంచి అనుమతి తీసుకున్నారు. ఎవరెవరికి చాన్స్ ఇవ్వాలన్నదానిపై కసరత్తు జరిపిన రేవంత్ రెడ్డి ఆ మేరకు జాబితాతో హైకమాండ్ వద్దకు వెళ్లినట్లుగా తెలుస్తోంది. పార్టీ పెద్దల నుంచి అనుమతి తీసుకుని వారి పేర్లను ప్రకటించే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. మరోపక్క కేబినెట్ విస్తరణ తర్వాత వివిధ మంత్రుల శాఖలను కూడా మారుస్తారనే ప్రచారం జోరుగా జరుగుతోంది.

- పీసీసీ అధ్యక్షుడి ఎంపికపైనా...

ముఖ్యమంత్రిగా ఉంటూనే ప్రస్తుతం పీసీసీ చీఫ్ గా కూడా వ్యవహరిస్తున్నారు రేవంత్ రెడ్డి. ఆయన పీసీసీ చీఫ్ బాధ్యతల నుంచి వైదొలిగి పార్టీ కోసం పని చేసే సీనియర్ నేతకు అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నారు. ఈ క్రమంలో పీసీసీ పదవి కోసం పలువురు సీనియర్లు పోటీ పడుతున్నారు. తన సోదరుడిని మంత్రిని చేసి తనను పీసీసీ చీఫ్ చేయమని కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరుతున్నట్లు చెబుతున్నారు. ఆయన కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. రేవంత్ రెడ్డి ఈసారి మహిళా, గిరిజన వర్గాలకు అవకాశం ఇస్తే మంచిదని సీతక్క పేరు ప్రతిపాదిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. సీతక్క కూడా ఢిల్లీకి చేరుకున్నారు. మొత్తంగా పీసీసీ చీఫ్ ఎంపికపై హైకమాండ్ ఆలోచనలు ఎలా ఉన్నాయో.. కూడా ఈ సమావేశం తర్వాత ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

చేరికలపైనా హైకమాండ్ తో చర్చలు

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఆ పార్టీని వీడి ఐదుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నుంచి ఇంకా పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఉన్నాయని ప్రచారం. బీఆర్ఎస్ పెద్దలకు అత్యంత సన్నిహితులు అనుకున్న వారికి మరో చాయిస్ లేకుండా కాంగ్రెస్ పార్టీలో వెంటనే కండువా కప్పేస్తున్నారు. మిగతా వారిని అందర్నీ ఒకేసారి పార్టీలో చేర్చుకోవాలని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నట్లు వినికిడి. ఈ నేపథ్యంలో ఎవరెవరు పార్టీలో చేరుతారన్న అంశంపై కూడా హైకమాండ్‌కు రేవంత్ రెడ్డి నివేదిక సమర్పించి ఉంటారని రాజకీయ వర్గాలు చెప్పుకుంటున్నాయి. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన తర్వాత తెలంగాణలో రాజకీయంగా, కాంగ్రెస్ లో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

రైతులతో కలిసి వరి నాటు వేసిన కలెక్టర్

- సేంద్రీయ ఎరువులను వాడాలని రైతులకు సూచన
- వడ్లకొండలో పచ్చిరొట్ట పంట పరిశీలన

అక్షర దర్బార్, జనగామ: జనగామ జిల్లాలోని వడ్లకొండ గ్రామంలో మంగళవారం వరి నాట్లు వేస్తున్న రైతులతో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వరి నాటు వేశారు. వారితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో నాట్లు వేస్తున్నారు? ఎంత కూలీ ఇస్తున్నారు? అని కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక వడ్లకొండ గ్రామంలోని రైతు మారబోయిన బుచ్చిరాములు పొలంలో కలెక్టర్ రైతులతో కలిసి వరి నాట్లు వేశారు. సేంద్రీయ ఎరువులను ఉపయోగించాలని, సకాలంలో నాట్లు వేసి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. రైతు ఆకుల భిక్షపతి పొలంలో వేసిన పచ్చిరొట్ట పంటను కలెక్టర్ పరిశీలించారు. పచ్చిరొట్ట సాగుతో భూసారం పెరుగుతుందని, అన్ని రకాల పోషకాలు భూమికి అందడం వల్ల అధిక దిగుబడులు రాబట్టవచ్చని రైతులకు సూచించారు. ఈ విత్తనాలపై ప్రభుత్వం రాయితీని అందిస్తోందని తెలిపారు. ఆయన వెంట డీఏఓ వినోద్ కుమార్, ఏఈఓలు, ఏఓలు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ తో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

కేసీఆర్ అలర్ట్..!

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తో ఫాంహౌస్ లో అత్యవసర సమావేశం
- పార్టీ మారొద్దని సూచన.. భవిష్యత్తు మనదేనంటూ భరోసా
- భేటీకి హాజరైన కేటీఆర్, హరీష్ రావు

అక్షర దర్బార్ హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అలర్ట్ అయ్యారు. ఎమ్మెల్యేలు చేజారకుండా జాగ్రత్త చర్యలు ప్రారంభించారు. ఇందుకోసం మంగళవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో తమ పార్టీ ఎమ్మెల్యేలతో అత్యవసరంగా సమావేశమయ్యారు. బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు పార్టీని వీడుతున్న క్రమంలో ఆయన ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. పార్టీ నేతలు భవిష్యత్తులో అనుసరించే వ్యూహంపై దిశానిర్ధేశం చేసినట్లు తెలుస్తున్నది. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని ఆయన హెచ్చరించి, భవిష్యత్తు తమదేనని భరోసా కల్పించినట్టు సమాచారం. మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్, వేముల ప్రశాంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తదితరులు హాజరైనట్లు తెలుస్తోంది.

- భవిష్యత్ వ్యూహంపై చర్చ..

ఎమ్మెల్యేలు పార్టీని వీడుతున్న పరిస్థితుల్లో మంగళవారం భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇప్పటి ఐదుగురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాసరెడ్డి, సంజయ్ కుమార్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కూడా పార్టీని వీడుతారని ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే ఆయన డిల్లీకి చేరుకున్నట్టు తెలుస్తోంది. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని ప్రచారం జరుగగా, అందులో వాస్తవం లేదని గంగుల ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలతో కేసీఆర్ అత్యవసర భేటీ ఏర్పాటు చేయడం బీఆర్ఎస్ పార్టీలో హాట్ టాపిక్ అవుతోంది. ఎమ్మెల్యేలు పార్టీ మారకుండా ఆయన నియంత్రణా చర్యలకు దిగినట్లుగా తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో ఎంత మంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారు అనేది ఉత్కంఠగా మారింది. కాంగ్రెస్ వైపు చూడకుండా నేతలకు ఎలాంటి హామీలు ఇస్తారనేది చూడాల్సి ఉంది. కాగా ఇవాళ అత్యవసర భేటీకి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలను ప్రత్యేకంగా పిలచినట్టు సమాచారం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరటాన్ని సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదని కేసీఆర్ పేర్కొన్నట్లు సమాచారం.

సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం..!

- పంచాయతీల్లో గాడి తప్పుతున్న పాలన
- పట్టించుకోని ప్రత్యేకాధికారులు..
- కార్యదర్శుల పనితీరుపై పర్యవేక్షణ కరువు
- పారిశుధ్య నిర్వహణపై అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం
- కంపుకొడుతున్న డ్రైనేజీలు
- ఎక్కడి చెత్త అక్కడే..
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్

అక్షర దర్బార్, కేసముద్రం: పంచాయతీల్లో పాలన గాడి తప్పుతోంది. అడిగేవారు లేకపోవడంతో అంతా అస్తవ్యస్తంగా మారింది. పంచాయతీ కార్యదర్శుల పని తీరుపై అజమాయిషీ లోపించింది. పారిశుధ్య నిర్వహణ గతి తప్పింది. ప్రత్యేక అధికారులు తమకు అప్పగించిన అదనపు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదు. జిల్లా అధికారులు మాత్రం అంతా బాగానే ఉందని కొసమెరుపు మాటలు చెబుతున్నారు. కేసముద్రం మండలంలో నెలకొన్న పరిస్థితి పై ప్రత్యేక కథనం..

ఉమ్మడి కేసముద్రం మండలంలో 40 గ్రామపంచాయతీలున్నాయి. సర్పంచుల పదవీకాలం గత జనవరి నెలాఖరుతో ముగిసిపోయింది. దీంతో ఫిబ్రవరి ఒకటో తారీఖు నుంచి ప్రత్యేక అధికారుల పాలన గ్రామపంచాయతీల్లో కొనసాగుతోంది. ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయాధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఇతర అధికారులకు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమితుల య్యారు. కాగా సదరు అధికారులు సొంత శాఖకు సంబంధించిన పని ఒత్తిడితోనే గడిచిపోతుండగా పంచాయతీల్లో పాలనపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. ఎప్పుడో ఒకసారి పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి వస్తున్నారు. కొంతమంది ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీల్లో పత్తా లేకుండా పోయారు.

పట్టించుకోని కార్యదర్శులు

ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై పర్యవేక్షణ లోపిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండల వ్యాప్తంగా పనిచేస్తున్న కార్యదర్శులు అధిక శాతం స్థానికంగా ఉండటం లేదు. ఇతర ప్రాంతాల నుంచి తాము పనిచేసే పంచాయతీలకు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితి నెలకొంది. కొంతమంది కార్యదర్శులు ఇష్టానుసారం విధులకు హాజరవుతున్నారు. సర్పంచులు పదవిలో ఉన్నప్పుడు అవకతవకలు జరగకుండా చూసేవారు. సర్పంచులు ఉన్న సమయంలో కార్యదర్శుల పనితీరుకు ఇప్పుడు తేడా కనిపిస్తోందని పలు గ్రామాల ప్రజలు బాహాటంగానే చెబుతున్నారు. అడిగేవారు లేరన్న భావనతో కార్యదర్శులు సమావేశాలు కార్యాలయ పనుల పేరుతో అందుబాటులో ఉండటం లేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపించడంతోనే ఈ పరిస్థితి నెలకొందన్న ఆరోపణలున్నాయి.

కన్నెత్తి చూడని ప్రత్యేకాధికారులు

ప్రత్యేక అధికారులు కనీసం రెండు మూడు రోజులకు ఒకసారి కూడా తమకు అప్పగించిన పంచాయతీలకు వెళ్లడం లేదన్నది కాదనలేని వాస్తవం. పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచకపోవడంతో కంపు కొడుతున్నాయి. కొన్నిచోట్ల కాలువలు చెత్త చెదారం, పిచ్చి మొక్కలతో నిండి ఉనికి కోల్పోతున్నాయి. డ్రైనేజీల్లో ఎక్కడికక్కడ నిలిచిపోతున్న మురికి నీరు నివాసాల మధ్య మురికి గుంతలు దర్శనమిస్తున్నాయి.మండలంలోని అధిక పంచాయతీల్లో ఇలాంటి సమస్య నెలకొంది.

ముంచుకొస్తున్న సీజనల్ వ్యాధులు

మండలంలో కురుస్తున్న వర్షాలకు పారిశుధ్య సమస్యతో దోమల బెడద పెరుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలను శుభ్రపరచడం ఎప్పుడో ఒకసారి ఉంటుందని ప్రజలు తెలిపారు. గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులకు సంబంధించి డెయిలీ శానిటేషన్ రిపోర్టు నమోదు చేయాల్సి ఉన్నా ప్రహసనంగా మారిందన్న విమర్శలున్నాయి. వర్షాకాలం ప్రారంభం కావడంతో డ్రైనేజీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లే నాథులే కరువయ్యారు. దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. కార్యదర్శుల పనితీరు పరిశీలించేందుకు ఎంపీవో ఉన్నా అటువైపు చూడని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు గ్రామ పంచాయతీల పాలనపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నాలాలను పరిశీలించిన కలెక్టర్

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణ పరిధిలో పలుచోట్ల డ్రైనేజీ నిర్మాణం కోసం నాలాలను కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ఇతర అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పరకాల–హుజూరాబాద్ రోడ్డులోని బండబాట వద్ద డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన సర్వే పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఆమెవెంట ఆర్డీవో డాక్టర్ నారాయణ, ఏసీపీ కిషోర్ కుమార్, కమిషనర్ నర్సింగ్, అధికారులు ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

ఎర్ర చెరువు రిజర్వాయర్ ను పరిశీలిస్తున్న కలెక్టర్

కాళేశ్వరంలో కలెక్టర్ పర్యటన

- ఆలయంలో ప్రత్యేక పూజలు
- చిన్న కాళేశ్వరం పనుల పరిశీలన

అక్షర దర్బార్,మహాదేవపూర్: కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రంలో స్వామి వారిని మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారిగా కాళేశ్వరం పర్యటనకు రాగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు కలెక్టర్ కు పూర్ణకుంభ స్వాగతం పలికి, స్వామి వారి శేష వస్త్రాలను అందజేసి ఆశీర్వచనాన్ని, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ గోదావరిపై నిర్మించిన వంతెనను పరిశీలించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరుగుతున్న బీరసాగర్ ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. చిన్న కాళేశ్వరం పంప్ హౌస్ ద్వారా కాటారం, మహదేవపూర్, పలిమెల, మహా ముత్తారం మండలాల్లో దాదాపు 45 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవకాశం ఉన్నట్టు అధికారులు వివరించారు. మహదేవపూర్ ఎర్ర చెరువు, మందరం చెరువు, కొత్తచెరువు పరిధిలోని 10వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల్లోని 63 గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందని కలెక్టర్ కు అధికారులు తెలిపారు. రిజర్వాయర్ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇన్చార్జి తహసీల్దార్ కృష్ణ, నీటిపారుదల శాఖ ఈఈలు యాదగిరి, తిరుపతిరావు, ఏఈ విజయ్ కుమార్, కాళేశ్వరం దేవస్థానం ఈవో మారుతి, మెగా కంపెనీ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ పాషాతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ కు సొంత భవనం నిర్మించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలోఎస్సీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో అక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నప్పటికీ ముందుకు సాగలేదని, ఆ భూమిలో ఎస్సీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను నిర్మించాలని కోరారు. ఎస్సీ హాస్టల్ కు సొంత భవనం లేక అద్దె భవనాల్లో కొనసాగుతూ అరకొర వసతులతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఎస్సీ వెల్ఫేర్ కు సొంత బిల్డింగ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్, సాయి తేజ, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

బంక్ యజమానిపై కేసు నమోదు..

అక్షర దర్బార్ ఎఫెక్ట్

అక్షర దర్బార్, పరకాల: పెట్రోల్ బంకుకు అడ్డుగా ఉందని ప్రధాన రహదారిపై డివైడర్ ధ్వంసం చేసిన బంక్ యజమానిపై కేసు నమోదైంది. గత వారం 'అడ్డుగా ఉందని రోడ్డుపై డివైడ్ ధ్వంసం' అనే కథనం అక్షర దర్బార్ పత్రికలో ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఆర్అండ్ బీ అధికారులు చర్యలు చేపట్టారు. బంకు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఆర్అండ్ బీ ఏఈ గోపీ తెలిపారు. కాగా, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువస్తున్న 'అక్షర దర్బార్' పత్రికను ప్రజలు అభినందించారు.

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

- భయపెడుతున్న గత అనుభవాలు
- వరదలతో ముంచెత్తిన వానలు
- కాలనీలన్నీ జలమయం
- గతం కంటే ఈసారి మరింత నష్టపోయే ప్రమాదం
- డ్రైనేజీలను పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- ముందస్తు చర్యలు శూన్యం
- ముంచుకొస్తున్న వర్షాకాలం
- భయాందోళనలో పట్టణ ప్రజలు

వానొస్తే పరకాల భద్రమేనా?

సైడ్ డ్రైన్ లేకుండానే వేసిన రోడ్డు | అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ

అక్షర దర్బార్, పరకాల : గతం నుండి గుణపాఠం నేర్చుకుని మరోసారి ప్రమాదం జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాల్సిన పరకాల మున్సిపాలిటీ నిద్రమత్తులోనే ఉంది. గతంలో జరిగిన విషయం మర్చిపోయి వరదల నుండి రక్షించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.. గత రెండేళ్లుగా తుఫాన్ నుండి పరకాల ప్రజల జీవన వ్యవస్థ ఆస్తవ్యస్తమై స్తంభించిన ఘటనలు ఎన్నో కనపడుతున్నా మున్సిపాలిటీ అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని పరకాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది వర్షాలతో బీసీ కాలనీ, అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ కూడలి, మమతా నగర్ ఇంకా ఎన్నో కాలనీలు నీట మునిగి, ఇండ్లలోకి వరద నీరు చేరి నిత్యవసర వస్తువులు కూడా వరదకు కొట్టుకుపోయిన ఘటనలు కళ్ల ముందే కనబడుతున్నాయి. అంబేద్కర్ కూడలిలో వ్యాపార సముదాయాల్లోకి వరద నీరు చేరడంతో లక్షల్లో నష్టపోయిన ఘటనలు కూడా కనపడుతున్నాయి. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదన్నది ప్రశ్నగా మారింది. గతేడాది మమతా నగర్ వర్షాల కారణంగా మూడు రోజులు ఇండ్ల నుండి బయటకు రాకుండా నిత్యవసర వస్తువులు కూడా లేకుండా చిన్న పిల్లలు ఎంతో కష్టాలు అనుభవించారని కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మమతా నగర్ లో నూతనంగా కట్టే డ్రైనేజీ కూడా ఇండ్ల కన్నా మూడు ఫీట్ల ఎత్తులో ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరకాల ప్రాంతం ఎన్నో సమస్యలతో ఉందని.. వరదలు వస్తే గతం కంటే ఎక్కువగా నష్టపోయే ప్రమాదముందని.. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మాట్లాడుతున్న అదనపు డీసీపీ సురేష్ కుమార్

విధుల్లో అలసత్వం వహించొద్దు

- అదనపు డీసీపీ సురేష్ కుమార్

- వ్యక్తిగత భద్రతా సిబ్బందికి శిక్షణ తరగతులు

అక్షర దర్బార్, హనుమకొండ: వ్యక్తిగత భద్రతా సిబ్బంది తమకు అప్పగించిన విధుల్లో అలసత్వం వహించవద్దని వరంగల్ పోలీస్ కమిషనరేట్ అదనపు డీసీపీ సురేష్ కుమార్ అన్నారు. ఈ కమిషనరేట్‌కు చెందిన వ్యక్తిగత భద్రతా సిబ్బందికి ఒక రోజు శిక్షణ తరగతులను మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. రాష్ట్ర సెక్యూరిటీ వింగ్ ప్రధాన కార్యాలయంకు చెందిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పర్సనల్ సెక్యూరిటీ వింగ్ ఇంచార్జి డీఎస్పీ నర్సిరెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ తరగతుల్లో వ్యక్తిగత భద్రతా సిబ్బందితో పాటు బాంబు నిర్వీర్యం విభాగం నిర్వహించాల్సిన విధులతో పాటు పీఎస్ ఓ భద్రత కల్పిస్తున్న వ్యక్తులను శత్రువుల నుండి ఎలాంటి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా పరిరక్షించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సంబంధిత విభాగం అధికారులు వ్యక్తిగత భద్రతా సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ వ్యక్తిగత భద్రతా సిబ్బందిగా విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తం వ్యవహరించాల్సి ఉంటుందని, శత్రువులకు ఎలాంటి అవకాశం కల్పించిన భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. ఇలాంటి ప్రమాదాల నివారణకై వ్యక్తి భద్రతా సిబ్బంది ప్రత్యేక శిక్షణ అవసరమని, ముఖ్యంగా భద్రతా సిబ్బంది వీఐపీ భద్రత కల్పిస్తున్న సమయంలో అనుక్షణం పరిసరాలను పరిశీలించడంతో పాటు, వేగంగా అనుమానస్పద వ్యక్తులను గుర్తించాల్సి ఉంటుందని సురేష్ కుమార్ పేర్కొన్నారు. వీఐపీ ప్రజల మధ్య సంచరించే సమయంలో విఐపికి ఏవిధమైన ప్రమాదం కలుగుతుందనే దానిపై భద్రతా సిబ్బంది ముందస్తు అంచాలను వేసుకోవాలని అన్నారు. వీటితో పాటు శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండాలని, ఆరోగ్య పరిరక్షణ కోసం భద్రతా సిబ్బంది నిరంతరం యోగా లేదా శారీరక వ్యాయామం చేయడం మంచిదని అదనపు డీసీపీ సూచించారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, పోలీస్ సంఘం అధ్యక్షుడు శోభన్ గౌడ్‌తో పాటు శిక్షణకు వచ్చిన సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నాగుర్ల పరామర్శ

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కౌడగాని అశోక్ రావు అనారోగ్యంతో మృతిచెందారు కాగా, విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి అశోక్ రావు పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుర్ల సంతోష్, మాజీ ఉప సర్పంచ్ ధర్మారావు, నాయకులు బాబురావు, ప్రతాప్ రెడ్డి, వీరన్న, దేవేందర్, శివరావు, కిషన్ రావు, ఆనందరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి దొమ్మాటి పరామర్శ

అక్షర దర్బార్, పరకాల : పరకాల గౌడ సంఘం నాయకుడు గుర్రం సదానందం తల్లి గుర్రం లక్ష్మి సోమవారం మృతి చెందింది. కాగా, మంగళవారం లక్ష్మి పార్థీవ దేహానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, సీనియర్ నాయకుడు పర్నెం తిరుపతి రెడ్డి, బొల్లె భిక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ఒంటెరు సారయ్య, నల్లెల్ల జ్యోతి అనిల్, పసుల లావణ్య రమేష్, దొమ్మాటి సదానందం గౌడ్, బండి కుమార్ గౌడ్, మార్క నారాయణ గౌడ్, బండి సమ్మయ్య గౌడ్, డాక్టర్. మడికొండ శ్రీను, మెరుగు శ్రీశైలం గౌడ్, ఆముదాలపల్లి మల్లేష్ గౌడ్, పుల్యాల గాంధీ, మరుపట్ల మహేష్, పోషణపల్లి నాగరాజు, దూలం వేణు గౌడ్, మార్క తిరుపతి గౌడ్, దండ్రె శంకర్ తదితరులు ఉన్నారు.

పరామర్శిస్తున్న కాంగ్రెస్ నేత దొమ్మాటి సాంబయ్య

సమిష్టిగా ఉంటేనే గుర్తింపు

- పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్

అక్షరదర్బార్, వరంగల్: పద్మశాలీ కుల బాంధవులు అందరు కలసి ఉంటనే గుర్తింపు ఉంటుందని, అప్పుడు ఏదైనా సాధించవచ్చని అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడేపు రవీందర్ అన్నారు. మంగళవారం వరంగల్ ఎల్‌బీనగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన నూతనంగా డివిజన్ అధ్యక్షులుగా నియమితులైన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం 19, 20, 26వ డివిజన్ అధ్యక్షులు క్యాతం రంజిత్, ములుక సురేష్, కూచన రమేష్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వడ్నాల నరేందర్, సామల వెంకటస్వామి, బొద్దుల కుమార్, వేముల నాగరాజు, వంగరి రాంప్రసాద్, దుస్సాకృష్ణ, కుందారపు గోపి, గుండు శ్రీనివాస్, బాలమోహన్‌రాజ్, చిలగానిరమేష్, బొప్పరాతి నగేష్, కూచనశివ, సిరిపురం శశి బాబు, రామ శివ, రంగుశ్రీధర్, చింతకింది రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ మార్కెట్లో సౌకర్యాలు కల్పిస్తాం..

జిల్లా మార్కెటింగ్ డీఈ ఎల్లేష్

అక్షర దర్బార్, నెక్కొండ : నెక్కొండ మార్కెట్‌లో కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని వరంగల్ జిల్లా మార్కెటింగ్ డీఈ ఎల్లేష్ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ను చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కార్యదర్శి కృష్ణ మీనన్ తో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. మార్కెట్లో శాశ్వత ప్రాతిపదికన వసతుల కల్పనకు పరిశీలించినట్లు తెలిపారు. ప్రధాన రహదారి వెంట నూతన షాపింగ్ కాంప్లెక్స్, మెయిన్ గేటు వద్ద మరమ్మతు పనులను చేపట్టాలని సూచించారు. యార్డ్ ప్రాంగణంలో ధాన్యాన్ని ఆరబెట్టడానికి నూతన ప్లాట్ ఫారం ఏర్పాటు చేయాలని సూచించారు. రైతుల విశ్రాంతి భవన నిర్మాణం, మార్కెట్ యార్డు ప్రధాన కార్యాలయంలో ఆధునీకరణ పనులు, గోదాం మరమ్మతు చేపట్టాలని డీఈ దృష్టికి తీసుకెళ్లినట్లు మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి తెలిపారు.

మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న డీఈ ఎల్లేష్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

- రూ 51 కోట్లతో 124 చెరువులకు మరమ్మతులు
- స్కూళ్లలో మౌలిక వసతుల కోసం రూ.140 కోట్లు
- ఔటర్ రోడ్డు కోసం కేంద్రానికి ప్రతిపాదనలు
- శాయంపేట, మొగుళ్లపల్లికి అంబులెన్స్ లు
- నేను పాలకున్ని కాదు సేవకుడిని
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

వంద ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

అక్షర దర్బార్, భూపాలపల్లి: అకాల వర్షాలతో భూపాల పల్లి నియోజకవర్గంలో గండ్లు పడి తెగిన మొత్తం 124 చెరువులను రూ.51 కోట్లతో మరమ్మతులు చేపించినట్లు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెప్పారు. మోరంచ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపామని, అనుమతులు రాగానే పనులను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాల సౌకర్యాల కోసం రూ.140 కోట్లు కేటాయించాం. బాగిర్తిపేట ఆర్చి నుంచి కొడవటంచ రోడ్డుకు రూ.35 కోట్లతో త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తామని అన్నారు. శాయంపేట, మొగుళ్ళపల్లి మండలాలకు 2 అంబులెన్స్ లను అందించం జరిగింది. అన్ని ప్రభుత్వ స్కూళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం.. ఆగస్టు 15లోపు నియోజకవర్గంలోని రైతులందరికీ రూ.2 లక్షల లోపు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించారు. సకాలంలో పంటలు వేసుకొని ప్రభుత్వానికి రైతులు సహకరించాలని కోరారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి రూ. 30 లక్షలు కేటాయిస్తానని ఎమ్మెల్యే అన్నారు. భూపాలపల్లి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర మంత్రి గడ్కారికి మా మంత్రి కోమటిరెడ్డితో ప్రతిపాదనలు పంపించాం.. త్వరలోనే ఆ పనులను ప్రారంభిస్తామని తెలిపారు.

- అనర్హుల పేర్లు తొలగిస్తాం

ఉద్యోగాలిస్తామని డబ్బు వసూలు చేసిన బ్రోకర్లు తాము వసూలు చేసిన డబ్బును బాధితులకు నెల రోజుల్లో ఇవ్వాలి. లేకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మొదటి దశలో ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇళ్లలో ఎలిజిబిలిటీ లేని వారి పేర్లను తొలగిస్తాం.. తిరిగి అట్టి ఇళ్ళను రికవరీ చేస్తామని సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. వారం రోజుల్లో మరో 430 డబుల్ బెడ్ రూం ఇళ్లను నిరుపేదలకు ఇస్తామని చెప్పారు.

- మారాడని అనడం సరికాదు

నేను ఎమ్మెల్యే అయిన తరువాత మారాడని కొంతమంది మాట్లాడుతున్నారు. అది సరికాదు. నేను పాలకున్ని కాదు సేవకున్ని అన్నారు. జిల్లాలో ఐటి మినిష్టర్ శ్రీధర్ బాబు ఉన్నారు. త్వరలోనే 100 ఎకరాలు కేటాయించి నియోజకవర్గంలో ఇండస్ట్రీయల్ పార్క్ ను ప్రారంభిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న యువతకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం తీసుకొస్తామని అన్నారు. నియోజకవర్గంలో రూ.160 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పూర్తి దశలో ఉన్నాయి. నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు రూ.43 కోట్ల పెండింగ్ బిల్లులను అందించామని చెప్పారు.

- రూ.5 కోట్లతో బ్రిడ్జి మరమ్మతులు

రూ.5 కోట్లతో టేకుమట్ల – రాఘవరెడ్డి పేట బ్రిడ్జి మరమ్మతు పనులను చేయిస్తున్నం. వచ్చే నెల 10వ తేదీ కల్లా మరమ్మత్తు పనులు పూర్తవుతాయని ఎమ్మెల్యే గండ్ర అన్నారు. ఇవే కాకుండా ఇంకా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి సగటున రూ.40 లక్షల వరకు వివిధ అభివృద్ధి పనుల కోసం నిధులను అందించామని, రాబోయే రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తానని ఆయన తెలిపారు.

ఆ ఐదుగురు!

- కేసీఆర్ మీటింగ్‌కు ఐదుగురు ఎమ్మెల్యేలు డుమ్మా
- బండారు లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, సుధీర్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి గైర్హాజర్
- ఢిల్లీలోనే మకాంవేసిన పటాన్‌చెరు ఎమ్మెల్యే
- నేడో రేపో కాంగ్రెస్‌లోకి వెళ్తారంటూ జోరుగా ప్రచారం

అక్షర దర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో ఎప్పుడు ఎవరు పార్టీ మారుతారో తెలియని పరిస్థితి నెలకొనడంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేరుగా రంగంలోకి దిగారు. వలసలకు అడ్డుకట్ట వేసేందుకు ఇవాళ తన ఫాంహౌస్‌లో ఎమ్మెల్యేలతో మీటింగ్ ఏర్పాటు చేశారు. అయితే.. ఈ సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితోపాటు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి గైర్హాజర్ అయినట్లు తెలుస్తుంది. మరోపక్క పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఢిల్లీలో ఉండటంతో ఆయన కూడా హాజరుకాలేదు. కాగా మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని ఢిల్లీ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. ఈయనతో పాటు కేసీఆర్ మీటింగ్‌కు గైర్హాజరైన ఎమ్మెల్యేలు త్వరలోనే హస్తం గూటికి చేరుకుంటారనే టాక్ బలంగా వినిపిస్తోంది.

- ఐదు రోజుల్లో ఇద్దరు

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఐదుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆపార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్ కుమార్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కూడా నేడో రేపో బీఆర్ఎస్ వీడుతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్న ఆయన పార్టీ పెద్దలను కలవనున్నారనే ప్రచారం జరుగుతోంది. గడిచిన ఐదు రోజుల్లో ఇద్దరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరడంతో గులాబీ పార్టీలో కలవరం రేపుతోంది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యేల్లో భరోసా కల్పించేందుకు, వలసలకు అడ్డుకట్ట వేసేందుకు కేసీఆర్ అత్యవసర భేటీ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారకుండా నియంత్రణా చర్యలకు దిగారు. అయితే ఈ సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడం చర్చనీయాంశమైంది.

జేపీ నడ్డాకు పుష్పగుచ్ఛం ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

రైతు భరోసాతో నిజమైన రైతులకు లబ్ధి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి
- దృశ్య శ్రావణ మాద్యమం ద్వారా రైతు నేస్తం
- పంట పెట్టుబడి సాయానికి అభిప్రాయ సేకరణ
- పాల్గొన్న అధికారులు, రైతులు

అక్షర దర్బార్, హనుమకొండ: రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. హనుమకొండ జిల్లాలో పరకాల రైతు వేదిక వద్ద నుంచి కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, వ్యవసాయ అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పలువురు రైతులు పంటల సాగు విధానం, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, రైతు భరోసా, రుణమాఫీ, బీమా సౌకర్యం, సాగుకు సంబంధించిన అంశాలపై అభిప్రాయాలను వ్యక్తం చేయగా స్థానిక రైతులతో కలిసి జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నిజమైన రైతులకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో రైతు భరోసా విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ, రైతులు, వివిధ సంస్థల నుండి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసాకు కొంత సమయం పడుతుంది కనుక రైతులు అర్థం చేసుకోవాలని కోరారు. రైతులు తమ అభిప్రాయాలను వ్యవసాయ అధికారులకు అందజేయాలని సూచించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు. సామాజిక మాధ్యమాలలో వస్తున్నట్లుగా పత్రికల్లో ఎలాంటి ప్రకటనలు ప్రభుత్వం చేయలేదని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, రైతులు

- లిఖితపూర్వకంగా అందజేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. రైతులు తమ అభిప్రాయాలతో పాటు ఏవైనా సూచనలు ప్రభుత్వానికి తెలియజేసేందుకు లిఖిత పూర్వకంగా వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని అన్నారు. లిఖిత పూర్వకంగా రైతులు అందించే వివరాలను ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. పరకాల మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు రైతు భరోసా, రుణమాఫీ, తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కె.నారాయణ, వ్యవసాయ శాఖ డీఏవో రవీందర్ సింగ్, తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో ఆంజనేయులు, పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తదితరులతోపాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.